## గీత కార్మికుడికి

# జాగృత్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



వెంకన్నకు నగదు అందజేస్తున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**డోర్నకల్, (ఖమ్మం) కెరటం న్యూస్**

ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుంచి కింద పడి తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడిని ఖమ్మం జిల్లాకు చెందిన జాగృత్ చారిటబుల్ ట్రస్ట్ శుక్రవారం ఆర్థికంగా చేయూత నందించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన డెంకనివెంకన్న వృత్తిరీత్యా గీత కార్మికుడు.. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు సంతానం.. కల్లుగీత ద్వారానే ఇతడి కుటుంబం గడుస్తుంది.. ఐదు రోజుల క్రితం వెంకన్న కల్లుగీతలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు.. ఈ ఘటనలో అతడికాలు తుంటి భాగంలో విరిగింది. దీంతో అతడు మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న జాగ్రత్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ వెంకన్నను పరామర్శించారు.. అనంతరం వైద్య చికిత్స నిమిత్తం ఐదు వేలు ట్రస్టు తరపున సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కేసగాని శ్రీను, మేకల శ్రీను కేసగాని నరసింహారావు, కృష్ణ వాసు, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాగృత్ చారిటబుల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు

## అఫ్జల్ హసన్ శుభాకాంక్షలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, క్రీడా, పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, ఎన్ఎస్ ఎయిర్‌లైన్స్ అధినేత డా.మహ్మద్ అలీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### రోడ్ల అభివృద్ధికి

## ఎంపి నామ కృషి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గురువారం శంకుస్థాపన జరుగుతున్న రోడ్లు మంజూరు కోసం ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ప్రత్యేకించి పలుమార్లు కలసి, విన్నవించి, లేఖలు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పలు విడతలుగా కేంద్ర మంత్రికి లేఖలు అందజేయడం జరిగింది. నామ కృషి ఫలితంగా ఈశ్వరమాధారం–భగవత్వీడు–మద్దివారి గూడెం రోడ్డు నిర్మాణానికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.15 కోట్లు మంజూరయ్యాయి. అలాగే వైరా నియోజకవర్గం పరిధిలోని కొణిజర్ల – చింతకాని 15.5 కి.మీ. రోడ్డు వెడల్పు, బలోపేతానికి రూ.20 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. ఖమ్మం – అశ్వారావుపేట జాతీయ గ్రీన్ ఫీల్డ్ రహదారికి అంతర్భాంగా నిర్మిస్తున్న ఖమ్మం– దేవరపల్లి జాతీయ రహదారిలో కల్లూరు మండలంలోని లింగాల గ్రామం వద్ద ఒక ఎగ్జిస్ట్, వేంసూరు. మండలంలో మరొక ఎగ్జిస్ట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, విన్నవించగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా ఈ జాతీయ రహదారి మార్గంలోని పినపాక, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, నత్తుపల్లి పట్టణాల పరిధిలో అంతర్గత రోడ్లను విస్తరించడంతో పాటు మురుగు నీటి కాల్వలనూ పూర్తిగా నిర్మించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కూడా కేంద్ర మంత్రిని ఒప్పించారు. అంతేకాకుండ ఎర్రుపాలెం జమలాపురం – చంద్రుగొండ రోడ్డు వెడల్పుతో పాటు వెంకటగిరి – కూనుమంచి రోడ్, బోనకల్ – ఆళ్లపాడు – రాయన్నపేట– వంగవీడు రోడ్డు, ఎర్రుపాలెం మండల కేంద్రం, పల్లెగూడెం – మంగళగూడెం రోడ్ల వెడల్పు, అభివృద్ధికి ఎంపీ నామ పెద్ద ఎత్తున కేంద్ర మంత్రికి ప్రతిపాదించి, కృషి చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో 11 కి.మీ. మేర రూ.92.50 కోట్లతో అశ్వారావుపేట – బూర్గంపాడు రోడ్డు, తదితర రోడ్లకోసం నామ చేసిన విశేష కృషి ఫలించింది.

### సమిష్టి కృషితో

# కంటి వెలుగును సక్సెస్ చేద్దాం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను అదేశించారు. ఈ నెల 18వ తేదీ నుండి వంద రోజుల పాటు (పని దినాలు)రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం పై కొత్తగూడెం క్లబ్ నందు కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్లు, అదనపు కలెక్టర్, డీ ఎం %డ% హెచ్ ఓ, ఇతర శాఖల అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి కంటి వెలుగు %ఖుజూజూ% తో కూడిన ట్యాబ్ లను పంపిణి అందజేశారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు మాట్లాడుతూ: గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారి ఆలోచన నుండి రూపుదిద్దుకున్న అధ్భుత కార్యక్రమం కంటి వెలుగు అని కొనియాడారు. కంటి చూపు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికి తెలిసిందే అని, మానవతా దృక్పథంతో కూడిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నూటికి నూరు శాతం విజయవంతం చేసేందుకు అంకిత భావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులందరిని భాగస్వాములు చేయాలన్నారు.మొదటి విడతలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా గిన్నీస్ రికార్డులో నమోదయ్యే తరహాలో ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో కోటీ 54 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి, 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం అరుదైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు. 1 శాతం బఫర్ టీమ్ (అడ్వాన్స్ టీమ్) లు పెట్టుకోవాలన్నారు. బృందాలకు అవసరం అయ్యే ఏర్పాట్లు చేయాలనీ, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అయ్యేలా అందరం కృషి చేద్దాం అనీ పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం కావడం సాధ్యమవుతుందని సీఎం కేసీఆర్ గారి ఉద్దేశ్యం కాబట్టి, అందరం కలిసి పని చేసి, కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని కోరారు. రెండవ విడత కంటి వెలుగు ను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 481 గ్రామాల్లో 48 టీమ్స్ ద్వారా 7.90లక్షల మందికి చికిత్స అందించనున్నమని, అందుకు తగు ఏర్పాట్లు చేశామని, సిబ్బందికి పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమం ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, హరిప్రియ నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కొత్తగూడెం, ఇల్లందు మున్సిపల్ చైర్మన్లు కాపు సీతామాలక్ష్మీ, దమ్మలపాటి వెంకటేశ్వర్లు, శిరీష, రవి బాబు, అశోక్ చక్రవర్తి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.